ఉపోద్ఘాతము.

ఆర్యవర్యులారా!

సకలలోకములకుఁ దల్లియగు శ్రుతిసతీమతల్లి భయభయభ్రాన్తస్వాన్తులయిన తనపిల్లలనెల్లరఁ గరుణాకటాక్షమున రక్షింపఁగోరి వారివారి యధికారమునకుఁ దగువిధముగా ననేకముఖంబుల నిరతిశయానన్దకన్దమగు మోక్షమునకు సాక్షాత్సాధనమగు జ్ఞానయోగంబును బరంపరాసాధనంబులగు కర్మయోగభక్తియోగంబులును బరమాదరంబున నుపదేశించుచున్నది. అందువలన మనుజులందఱును దమకు రుచించిన మార్గముల నవలంబించి యపవర్గమున కభిముఖులయి మెలంగుట కవకాశము కల్గుచున్నది. భూతలంబునఁ గేవలజ్ఞానయోగులైన యుత్తమాధికారులు కోటికొక్కరు నూటికొక్కరుగా నుందురు. తక్కినవారందఱును మధ్యమాధికారులుగాను మందాధికారులుగాను నుందురు. కావున వారికిఁ గర్మయోగ భక్తియోగములే ప్రధానంబులయి చూపట్టుచున్నవి. అందునుఁ గలియందలి మానవులనేకులు కేవలము మందాధికారులు గావున వారికి ముక్తిసాధనములలోని భక్తియోగమే ప్రధానభూతంబయి కానంబడుచున్నది. పరమార్థంబగు పరతత్త్వంబు నిరుపాధికంబయ్యును సోపాధికంబుగాఁ దక్కవఱియొక్కవిధముగా నారాధింప నశక్యంబగుటంబట్టి భక్తియోగాసక్తిగల కొందఱు నామధేయరూపధ్యేయ మయంబులయి శుభవిధాయకములయిన యుపాధుల నాధారముగఁ జేసికొని హరిహరాది దివ్యమూర్తులను భవ్యవచనరచనల సంగీతభంగి ననుసరించి యంతరంగ బహిరంగంబుల నుతించుచు సేవించుచున్నారు. సామవేద నిదానంబై నామరూపాత్మక సప్తవిధ స్వరవర్ణస్వరూపంబగు గానంబు వీణాదిసాధనముఖంబుల వర్తిల్లుచు మార్తాండమండలాంతర్వర్తియగు శ్రీమ

న్నారాయణం బ్రతిపాదించుచున్నది యని యుపనిషద్దేవి జ్ఞానధనుల యుల్ల
ములకుఁజేటి తెల్లముగాఁ దెల్పుచున్నది. మోక్షాపేక్షగల మానవుండభిమానము
మాని శ్రీకృష్ణాభిధానుభగవానుఁ జిత్రచరిత్రసూచక చిత్రగానంబుల వినుతింప
వలయునని భాగవతము "గాయన్విలజ్జో విచరేదసంగ" అను వచనముచేఁ దెల్పు
చున్నది. పసుశిశుసామాన్యమునకే చిత్తమునందు సత్వవృత్తింబాదుకొల్పు సంగీత
విశేషంబు భగవద్ధ్యానపరాయత్తులగు వారిచిత్తముల సత్త్వవృత్తింబాదుకొల్పుట
యొకవింతకాదు. పూర్వోక్తమగు నట్టిపరమేశ్వరారాధనంబున మునుమున్ను
బాహ్యాలంబనములేక యంతరాలంబనము చేకూరనేరదు కావున నారంభములకు
బాహ్యారాధనంబే ప్రధానభూతంబయి కానంబడుచున్నది. ఆ యంతరంగబహి
రంగోపాసనలఁ జేయునపుడు వైరాగ్యభాగ్యముగల భక్తులు శాంతరసప్రధాన
గానవచోరచనలఁ బ్రశాంతమగు పరమేశ్వరస్వరూపము నారాధించుచున్నారు:
రాగాయత్తచిత్తులగు వారు శృంగారరసప్రధానములయిన సంగీతవచనంబులచే
వల్లవీవిలాసనముల్లాసము నభినయించు శ్రీకృష్ణభగవానుని జగన్మోహనదివ్యరూప
మును నుతించుచుసేవించుచున్నారు. అట్టియుపాసన చూపట్టనిచో రాగాభిభూ
తచేతస్కుల యుల్లంబులు పల్లవించి దైవంబనుమాటయేని పాటింపనేర్చునో
క్కో? రాగముతో దైవగానము సలిపిననయ్యది తదధిష్ఠానప్రభావముచే నేనాఁటి
కేని దైవనిష్ఠను సమకూర్పకమానదు. అగ్ని నాశ్రయించిన యయఃపిండంబునదాహ
కతాశక్తికలుగకమానునా? ఇక్కాలమున నెక్కడఁజూచినం బెక్కండ్రు రాగ
ద్వేషాది దోషదూషిత చేతస్కులేగావున నట్టివారికి భక్తిరుచిచూపుట కది పర
మయుక్తియని చెప్పనొప్పును. ఇమ్మాట చక్కఁగావిచారింపని వారిమానసము
నకు వెక్కసముగాఁ దోఁచిన నది యుపాధిదోషముగాని వస్తుదోషముకానే
రదు. తత్త్వజ్ఞానఘనులగు మహనీయుల శ్రోత్రంబులకు శృంగారచరిత్రంబు
లును బరమార్థప్రతిపాదకములయి తోఁచుం గావునఁ దాదృశరసప్రతిపాదక
గానవిశేషంబు పామరులకే యుపకారముగాని ప్రాజ్ఞులకుపకారము కాద

నియమంబులేదు. మున్ను పరమభక్తాగ్రేసరులగు శ్రీనారాయణతీర్థస్వాములవారు శ్రీకృష్ణభగవానుల శృంగారరసభరితసంగీతములతోఁ 'కృష్ణలీలాతరంగిణి' యను గ్రంథమురచించి యనేకముఖంబులస్తుతించి సగుణబ్రహ్మసాక్షాత్కారముఁ గాంచి తత్త్వనిష్ఠాగరిష్ఠులై జీవన్ముక్తులయి తరువాత విదేహముక్తిఁజెందలేదా! వారిజ్ఞానసంపదకాసగుణోపాసన రవంతయే నంతరాయము కలుఁగఁజేయనేర్చెనా? ఆగ్రంథాంతంబున నుపనిషద్రహస్యముల సంగీతరూపముగాఁ బ్రచురపఱుచుటయే వారిజ్ఞానవైరాగ్యభాగ్యము సూచించుచున్నది. శ్రీజయదేవకవీంద్రుఁడు శ్రీకృష్ణుని శృంగారచరిత్రమును శ్రోత్రపేయముగా "గీతగోవింద" మను పేరిట రచించి యనేకవిధంబుల నారాధించి జ్ఞానధనుఁడై యౌపనిషద్రహస్యములఁ గొల్లఁగా వెల్లడిచేయుచుఁ "ప్రబోధచంద్రోదయ" మను వేదాంత నాటకంబు రచించి తనయంతేవాసినుద్ధరించి బ్రహ్మభావంబు సంపాదింపలేదా! అట్టిగ్రంథంబులన్మహనీయుల కుపకారకములు కాకపోయెనా? భగవదుపాసన యేవిధముగానైన నుపకారముచేయకమానదు. ఇట్టియభిప్రాయంబు మనంబునఁ బెట్టియే శ్రీమహారాజరాజశ్రీ శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దరు జమీందారుగారు శృంగారరసప్రచురముగా నీ "గానామృత" మను గ్రంథమును రచించినారు. వారును శాంతరసప్రధానత్వము సూచింపఁదలంచియే యుపక్రమోపసంహారములయందుఁ దత్త్వప్రతిపాదకంబులగు నుతివచనంబుల రచించినారు. శ్రీవారు గోదావరీమండలస్థమగు నేలూరునందునివాస మేర్పఱుచుకొని, లక్కవరము, బయ్యనగూడెము, బిల్లుమిల్లి, వెల్ల, మున్నగు ప్రదేశముల నేలుచు, సతతము శివాసక్తింబ్రవర్తిల్లుచు నిగర్వశిరోమణియు, సరసులునై, యాంధ్రభాషాయోషామణింజేరఁదీసి మిక్కిలి గౌరవనీయులుగా నెన్నఁదగియున్నారు. (1) మార్కండేయశతకము (2) శ్రీహరిశతకము (3) ఈశ్వరశతకమునను శతకత్రయమును, పిదప 'నలనాటకము'ను, రచించిరి. ఇప్పుడు 'శృంగారరసప్రవాహిని' యను పేర నొక నూతనప్రబంధమును రచించుచున్నారు. ప్రస్తు

ఉపోద్ఘాతము.

కాలానుగుణ్యముగా వచనప్రబంధముల వ్రాయ నుద్యుక్తులై యున్నారు. వీరి సర్వకార్యముల జక్కఁజేయుచు, ఆంధ్రభాషను వృద్ధిపొందించు మార్గముల నెక్కొల్పుచు, పరమేశ్వరుండు వీరికి దీర్ఘాయు నొసంగుఁగాత! గుణగ్రహణ పరాయణులగు సుధీవరేణ్యులారా! తమరపరభారతీమూర్తులరగుటంబట్టి యీ పుస్తకంబున విస్తరిల్లియున్న చిలుకపలుకులవలన నెంతయు సంతరింతురుగాక. మఱియుం దమరు విబుధశిఖామణులగుటంజేసి యీ భుజంగరాయకళానిధివలన జనించిన యీ గానామృతముం జదివిచూచి పరితృప్తివహించి నా యిప్పలుకులఁ గుప్పలుకుప్పలుగా నుప్పతిల్లునున్న తప్పులన్నియుక్షమించి కటాక్షింపవలయు నని ప్రార్థించుచున్నాఁడను.

ఇట్లు భవద్విధేయుఁడు,

నందిరాజు - చలపతిరావు.

శ్రీ

కృతినాథస్తుతి.

శ్లోకము.

శ్రీమద్ధ్యాయామిమిథ్యాచకచకవిరచచ్చైత్యసత్యస్వరూపమ్।
హృద్యంసన్మానివేద్యంశ్రుతిమహితసతీభాగ్యసౌభాగ్యకన్దమ్।
సిద్ధంసర్వానువిద్ధంపరమశివమయంభవ్యదివ్యప్రకాశమ్।
మార్కండేయేశ్వరాఖ్యంనతజనసుఖదంభాగధేయంమదీయమ్॥

శ్రీరస్తు.

గానామృతము.

శ్రీమార్కండేయస్వామినే నమః.

శ్రీకృష్ణస్తుతి.

2. ఉ॥ శ్రీవిలసిల్లు నే విభుని - చిత్రచరిత్రల నెల్లఁ దత్త్వవి।
ద్యావిశదాత్ములౌ మునిజ - నాధిపు లౌపనిషద్రహస్యముల్।
భావనచేసి చేసి యుప - వర్గ నిరర్గళ పూజ్యరాజ్యల।
క్ష్మీవిభవంబుఁ దాల్తురల - కృష్ణుఁ బరాత్ము మనిన్భజించెదన్॥

కృష్ణస్తుతి.

3. జంఝూటి రాగము: ఆదితాళము.

పల్లవి. శ్రీలా మునిజన-పాలా భవ భయ
వేల్లానత సుర-సాలా సుశీలా॥

2. రామా కలుషవి-రామా జగదభి
రామా ఘనసుఖ-ధామా సుధామా॥ శ్రీలా॥

3. ధీరామహిమగ-భీరామహితవి
చారాసదవన-సారావతారా॥ శ్రీలా॥

4. గోపాలకకుల-దీపాయితఖల
పాపాసురహర-చాపాగ్రరోషా॥

5. శృంగారసురుచి-రాంగాసరసభు
జంగాధిపసద-పాంగానుసంగా॥

సరస్వతిప్రార్థన.

4. హిందుస్థాని కాఫీరాగము. ఆదితాళము.

పల్లవి. నలువరాణి-వాణీ-అలినీలవేణి॥

1. సురుచిరవాణీ-భరణపగాణీ
సరసిజపాణీ-పరమపురాణీ॥

2. వరగణపేటీ-దురితకవాటీ
యరిగిరికోటీ-హరశతకోటీ॥

3. శ్రుతిశతభూషా-శ్రుతిహితభాషా
నతకృతపోషా-శ్రితనుతవేషా॥

4. విమలచరిత్రా-కుమతిలవిత్రా
కమలసునేత్రా-సుమసమగాత్రా॥

5. వినుతశుభాంగా-మనుఘనరంగా
వినతభుజంగా-వనసదపాంగా॥

శివప్రార్థన.

5. హిందుస్థాని కాఫీరాగము: ఆదితాళము.

పల్లవి. శివదైవమేవసేవే॥

1. మణిమయమకుటమణిభూషణదివ్యభవ్యకరణమ్॥ శివ॥
2. రణజయముచాపమగణనమ్యరమ్యచరణమ్॥ శివ॥
3. నుతిపరమతిసురపతిపూజ్యరాజ్యభరణమ్॥ శివ॥
4. పాపమునగపదమునుపసర్వగర్వహరణమ్॥ శివ॥
5. శుభకరమిభహారమభయాత్మకాత్మకరణమ్॥ శివ॥
6. త్రిభువనవిభుమినసుభుజంగశృంగశరణమ్॥ శివ॥

గణపతిప్రార్థన.

6. జంఝూటిరాగము. ఆదితాళము.

పల్లవి. శరణురా గణరాజరారా

పరాపరం పరాపరా॥

1. నతజనపోషా—సంతతమునతోషా
   శ్రుతిభాషా—నుతశేషా॥ శరణు॥
2. చరణసరోజా—ధీరమణీపూజా
   కరరాజా—సురభూజా॥ శరణు॥
3. దురితలవిత్రా—పరమపవిత్రా
   సురమిత్రా—హరపుత్రా॥ శరణు॥
4. అనుపమవిద్యా—ఘనమునిహృద్యా
   యనవద్యా—మునివేద్యా॥ శరణు॥
5. పరమశుభజంగా—ధరసుభుజంగా
   శరణాంగా—పరభంగా॥ శరణు॥

స్వరసాహిత్యములు.

7. బిళహరిరాగము: ఆదితాళము.

గాపాధప మగరిగరిస సధసారి-
బాలామణి బిగికవుఁగిలి విడఁజాలి-
గారిసాస నిధసరి గాపా-
జాలిమాలి కనుఁగొనవేరా! -
ధపధాసా-రిసరీగా-
వినవేరా! - మనవేరా!
మగరిసనిధపమగరి॥
కినుక యిటుచనునఁటర॥

1 ధపమగరీ-పమగరిసా-
నతియనెరా-గతియనెరా-
నిధసరిగపధ సాని-
సతి, కుటిల గతి నీకు-
ధగరిసనిధప మగరి॥
వ్రతమా? మదికఱుగదుర? ॥

2. గగరిగాస-రిరిసనీధ-ససరిరి-
బెదరువారి-పొదలమారి-పరుగిడు-
గగపమాగ-గరిగగధపధా-
సుదతిఁజేరి-మదనుఁడదయుఁడై-
గగపధాప-ధధసనీధ-గరిసరి-
మదముమీఱి-మోదముమారి-తెఱలెదు-

గానామృతము.

సనని ధాప-ధధపపామ-గరిసరి॥

ప్రవరమేటి-పదనునూరి-గురియిడె॥

3. ధాపమగగపా-ధపా-

మంగళమిఁకనం-గనం-

మగరిగారిసనిధరీ-గరీసనిధపా-ధస-

గన, భుజంగశయభుజం-గపుంగవశుభం-కర-

పధసరిసారిస

యశులకురంగట,-

సరిగప గాధప-

చిలుకలచెంగట,-

పమగరిగాధపసా-

కొలఁకులముంగిటఁ,దా-

సరీరి-సగాగ-

నలంగి-నలంగి,

సరీరి-సనీని

తలంగి-తొలంగి,

ధపాప-మగాగ-

మలంగి-మెలంగి,-

రిసారి-గపా-

కలంగె-సురా.-

ధపమగరిసా-గరిసనిధపా-

మసలుకొనెరా-మరలిఁజనురా!-

ససా-పపా-సపా-ససారీ॥

పరా-కురా-బిరా-నరారా॥

స్వరసాహిత్యములు.

8. హిందుస్థాని కాఫీరాగము రూపకతాళము.

స్వ॥ సా ని ధ నీపమ గారి సా -
సా॥ సా ర స లోచన వే చె రా-
స్వ॥ నీ గారి మాపా నిని॥
సా॥ వే మారు నీ రాకకు॥

1. సారి గరిసనిధనీ-పాధ నిసనిపమగా
కో రి వలచినదిరా-మారుసతికిఁబ్రతి రా
కీ గమ గరిసనిసా-నీసరి గరిసారిమపని॥
చేరికవుగలిడరా-యేరిని మదిఁగోరదుచెలి॥

2. మాపమ గరిసరి గమపమా-
రాజ వ దనయెదనువలరా-
పధనిసపసనిని పమా-
జూముదముకదురశర రా-
ప ని స రి గ రి స ని ప మా-
జేఁబలుప బెద రి ని జ రా-
గరిసని పనిసరి గ మా-
జవని ని నుశరణ నెరా-
గరిగ మా-నిధప మా-
జగతి రా-జగోతి రా-
సనిపమ గ రి మ సని॥
జనవర మనపవ్వర॥

గానామృతము.

3. సా రి గ మ రి గ స గ రి-

ఆమగువ నగవు మొగ-

స ని ప స ని ప మరి గమ గరి-

మల క లువ లచెలి గెలిచెడు-

సా ని ప-

నా చె లి-

రి గ మరి మపని మప ని ధ ని-

సొగ సుఁగ నులుతొఁగ ల మిగులు-

స సా రి గ రి స ని నీ-

మ రా ళి గ మ న సు మా-

ప పా ధ ని ధ ప మ గా-

ఘ రా శి చి కు ర సు మా-

రి రీ గ మగరి ని సా-

వ రాల తరువుసుమా-

ని నీ ప ని సగరీ మప ని స రిగని సరిప నిసమపని-

క డా ని మి సి మి డాల్ దె లుపు బ లుపుజిగిబిగిఁగొనుచనులు-

సని పమ గరిమ ప ని ధ ని స-

ప సి డి క డ వ లఁ దె గ డె డుర-

రి గ మ సా-

క లి కి రా-

ధ ని స పా-

చి లు క రా-

రి గ మ సా-

న త భు జం-

రి మ ప ని ధ ని॥

గ పతి వినుత॥

---

9. కల్యాణిరాగము: ఆదితాళము.

స్వ॥ సా ని ధ రి స ని ధ ప మ గ మపదా-

సా మి చె లి ని ను వ ల చి పి లి చె రా-

రి స ని ధ ప మ - గ మ ప ధ ని॥

స మ య మి ది య - స కిం గ లి యు॥

సా రి గ మ ప మ ధ -స ని ద ప మ ద-

ఆ మెలంత కలంత-క ల నినుంగని-

ధ గ రి స-ని ద-రి స ని ద ని॥

క లి య-గం జ ని-యు లి కి ప డు॥

1. మా ప ద ప మ-ప ద ప మ గ మ ప ద ని ద

ఆ ప డం తు క-యొ డ లి యొ డు పు న డ క

ద ని స రి స ని ద ప మ ప ద-

వ డు వుం దొ డ ల బె డం గుం గ న-

గ మ ప ద ని ద-ప మ గ మ ప ద-

జ డ వ డు గు లు-నె డ ద లు క డు-

ధ ని స రి స ని ద ప ద ని॥

స డ ల సు డి వ డు దుగర॥

2. పా మ ద ప మ గ రి-

ని క్కు చ ను లే ప యి-

గా మ రి గ మ గ రి-

నొ క్కు లు ప జ చు చు-

సా రి ని స గ గ రి-

చె క్కి లి ప లు మ ఱు-

సా ని ద ని స గ రి-

నొ క్కు చు వ ల పు ల-

పామ-దాప-సాని-రిస-

హొళిఁ-జాలి-కేళిఁ-దేలి-

గ రి సని-రి స ని ద-

కి ల కి ల-న గ వు లఁ-

స ని ద ప-మ ప ద ని॥ సాని॥

గొలుపుచు-సా గి య ర॥ సామి॥

3. సా ని ధ ని స ని ద పా మ గ రి సా-

అంగ జుఁడు గ న య ముం గొ న యు ముం-

ధ ని స రి గ మా ప ద ని-

గొ లి పె ర భు జం గ న ర-

పా మదప మ గ-

పుం గ వ వ ర ద-

రి గ మ గ రి గ-పా ధ ని స రి గ-

తా ళఁ గ ల దు ర-వే ళఁ గ డ ప క-

సా గ మా ద ని॥ సాని॥

లీ ల నే ల ర॥ సామి॥

---

10. వసంతరాగము॥ ఆదితాళము.

స్వ॥ సా ని ధ మా గ గ మా-గ మ ధా ద ని॥ సాని॥

చా న-రో వే చ న వే-స కి పా లి కి॥ చాన॥

1. సా రి గ రి స ని ధ నీ-

మా న ము వ ల దిఁ క నా-

ధా ధ ని ధ మ గ రి గా-

మూ న ము వి డఁ ద గు నా-

స ని ధ ని ధ మ ధ ని॥

మ న వి వి ను మ న వె॥

2. మా గ మ ధ మ గ రి స ని స రి గా-

ఆ మ గు వ బి గువు చనుఁగ వ బల్-

గ రి మ గ ధ మ గ రి స రి-

సొగసుఁ గనఁగ నె ద బి గి-

మ మా గ రి స ధ ధా మ గ మ-

త టూ లు న నె ప టూ లు మ ను-

నినీధ-ససాని-ధనీధ-మధామ-

తుటూరి-మిటూరి-నటూరి- క టూ రి-

గ మ ధ ని॥

యగు బలె॥!

3. సా ని ధ ని స రి గ రి స ని ద ని ధా-

ఆ క లి కి చి లు క ల కొ లి కి సు మా-

గ రి స-ని ధ ని-ధ మ ధ-

వ ల పు-గె లు పుఁ-గొనఁగ॥

ని సా రి గ రి స-నీ స రి స ని ధా-

శీ లూ రఁ గ షి సి-నీ ప ను పు ను దా-

రి స ని ధా - గ రి స దా -

న యు ము గా-భ యు ము గాఁ-

ని స రి సా ద ధ ని ని-
గా ను భు జం గ వి ను తు-
స స రి గ రి స- ని స రి రి స ని-
ర తు ల కృ తు ల-న తు ల గ తు ల-
ధ ని ధ మ-గ రి స స-
వ నఁ గి యుఁ-బె నఁ గి యు-
ని ధ మ గ మ ధ ని॥ సాని॥
మ ను పఁ డె లు వ వె॥ చాన॥

కృష్ణలీల.

II. శంకరాభరణరాగము: అటతాళము.

పల్లవి॥ బంగారు తండ్రియఁటే - యశోదాని - పట్టి కొంటుకాడఁటే॥

1. అంగనరో! యెంత-నంగనాచి వెనీవు-
ముంగిట నేనాడు-బంగరు కెంపుల-
బొంగరములుకన్నా-జంగఁజేసి పైట-
కొంగునరవికెమ-ఱుంగనడాచితే! -
దొంగతనమునె-తింగినాఁడన-
నంగునకుఁ దెలు-పంగల, నవియొ-
సంగుమనియు-ప్పొంగుచునులకు-
చెంగునంగొని-భంగపఱచెను॥ బంగారు॥

2. ఎట్టివాఁడో నీదు-పట్టివ్వాడవమ్మ-
యెట్టు సైతుమమ్మా-
పట్టపగలందఱి-యెట్టియెదుట నొక్క-

చిట్టిపూలబంతి-కట్టి నాపయి వైచి-
కుట్టెఁగుట్టైనదె-గట్టి తేలునీను-
కట్టుచీరెదూరె-నెట్టులోర్తుఁ ! యని-
యట్టెపైఁబడి-పుట్టమూడిచి-
బిట్టుకౌఁగిటఁ-జుట్టికుచములఁ-
బట్టి, బయలున-నిట్టనిలువుగఁ-
బెట్టినవ్వుచుఁ-పట్టె చేతుల॥

3. బిత్తరి ! నీవెంత-యొత్తో కాంతునని-
హత్తికౌఁగిటనొత్తెనే॥
అత్తచూచినా-యత్తగారు కోప-
మెత్తియౌర ! యోరి ! -మత్తడంతునన్నఁ-
బెత్తనంబునీకు-సత్తువలేదనీ-
చిత్తమురీతి కే-లెత్తిసల్పువాఁడ-
గుత్తకొనినీ-ముత్తకాశిని-
క్రొత్తగుబ్బల-మత్తడంచెద-
తత్తధిమితధి-తత్తయనిన-
నెత్తికొనిపలు-గత్తియాడెనె॥

4. దండను నా నాథుఁ-డుండఁగా వాతెఱ-
గండిపడనొక్కె—నే॥
దుండగీఁడువాఁడె-వండురా ? యనఁజనుఁ-
గొండలనడుమ-నుండినూఁగారను-
నొండు నెపమునరా-నుండు రాహువు చేర-
కుండఁగ ముఖశశి-మండలముననధర-

ఖండమునఁగడు-నిండినసుధకు-
గండిచేసితి-వండఁబాపితిఁ-
గొండెమా? యిది-రండుభుజగవి-
భుండుతీరుచుఁ-గొండుతగవనె॥ బంగారు॥

కీర్తనములు.

---

12. కన్నడరాగము: ఆదితాళము.

పల్లవి॥ రారామా చెలి నేలరా-లేచి-రారామా చెలి॥
మేరా-నీకిదిమంచిదేరా-వేసవయయ్యో లేరా-
లోకులునవ్విపోరా-రారా చెలి నేలరా॥

1. మల్లి-విరులఁజాలవెల్లి-విరియఁగఁబాన్పుఁజల్లి-
కురుల జడలల్లి-సిరులవిలసిల్లి-త్రుళ్లినదిర॥ రారా॥
2. సొక్కి-మాపునిధాకఁజిక్కి-యూరనికాకస్రుక్కి-
తీరనిమోహమెక్కి-నేరముపైప్రమొక్కి-దక్కితిననె॥ రా॥
3. మేని-మెఱుఁగులఁజాలఁబైని-మెఱయఁగఁజేయుదాని-
మెఱపులమోసపోని-తెఱఁగునుగానవేని-హానియౌననె॥ రా
4. మేల?-చనవుతడవేల? కినుకకిది వేళ?
వినుభుజగపాల!-ఘనులకిదివాల?-పోలదుర॥ రారా॥

---

13. హిందుస్థాని కాఫీరాగము. అటతాళము.

పల్లవి॥ మేలమా?-సామీ! యేమిర-మేలమా?
తాళఁజాలదు బాలరా-మరు-

కేళిఁగూడఁగ వేళరా—తడ—
వేలచేసెదు గోలరా—నీ
లీలనైననుఁ దేటి చూడవు॥

1. పంతమా ? —సామీ ! దానితోఁ—బంతమా ?
చెంతఁజేరవుకోపమా ? —యిను —
మంతఁజూడవుశాపమా ? —యల—
కంతుఁడే చెర పాపమా! —యా
యింతినీకయి యెంతసౌఖ్యర॥

2. మాటరా—సామీ ! నీకు—మాటరా॥
సాటిదానితోఁగూటమా ? —నీ—
పాటివారికివాటమా ? యా—
బోటికై యారాటమా—హా !
సూటికాదది మేటివారికి॥

3. యంత్రమా ? సామీ ! యేమిర ?—యంత్రమా
మంత్రిప్రగడ కులేంద్రుఁడు—కవి—
తంత్రపరమానందుఁడు—స
న్మంత్రియా భుజగేంద్రుఁడీనీ—
మంత్రమెఱిఁగెనుదంత్ర మేలర ?

---

14. ఆనందభైరవి రాగము : అటతాళము.

పల్లవి॥ మ్రొక్కెద—స్వామినీకు—మ్రొక్కెద॥

1. రేపురమ్మని మాపురమ్మని—తేపతేపకుఁద్రిప్పఁబోకుర
కాపురముఁబాసితినినీకై—యోపఁజాలరమారుబారి

2. నిబ్బరంబుగ నాదు బిగిచను-గుబ్బలంగొనికాఁగిలింపర।
గొబ్బున ననబ్బబ్బ! యామురు - దెబ్బలకు నే నోర్వఁజాలర॥ (మొ

3. మల్లెలును విరిజాజిపూవులు-కొల్లగాఁ దెప్పించియుంచితి।
నుల్లమిఁక రంజిల్ల నాపై-చల్లి పాపరకాము తాపము॥ (మొక్క

4. చాలుఁజాలు భుజంగరావటు-చాలఁగా నిను సన్నుతించిన।
జాలమిటు సేయంగ నేర-యేలరా యీ కోపమేలర?॥ (మొ॥

---

15. శుద్ధతోడిరాగము: ఆదితాళము.

పల్లవి॥ ఆపలేని మోహమేమిరా-సామిగనాపై॥ ఆప॥

1. రేపటికి మాపటికిఁ-గోపమేల దానితోడ।
నాపలేక దానిపొందు-నమృతపుసారమొందు॥ ఆప॥

2. మనసుతీర నొక్కసారి-మారుకేళిఁగూడుమని।
మనవిచేసి వేఁడుకొన్న-మాటలాడని వానికింత॥ ఆప॥

3. ఎన్నిదినములనాఁడు-నన్నుఁజూచి నాఁడవౌ।
యిన్ని నాళ్లు లేని ప్రేమ-యిప్పుడేలకలిగెరా॥ ఆప॥

4. మదన జనక నేఁడునీదు-మనసుతీరిచెదరా।
ముదముమీఱ భుజంగరావు-సదయతఁ బాలింపఁబోరా॥ ఆప॥

---

16. హిందుస్థానీ కమాచిరాగము. అటతాళము.

పల్లవి॥ తాళఁజాలరా-యిఁక నేఁ-దాళఁజాలరా।
జాలమేల వెన్నెలలరాజు వలరాజుఁ జేరెనిఁక॥ తాళ॥

1. చనుమానము చే-మనవిచేసినను।
మనమున నెన్నవు-మంచివాఁడవౌ॥ తాళ॥

2. సరసుఁడంచు నిను-సరసకుఁబిలిచితిఁ।
గరుణఁజేసితాప-భరముతీర్పరా॥

3. మదనుఁడుశరముల-పదనురానూరెడు।
నదనిదే కౌఁగిటఁ-గదియింపఁగనను॥

4. రాజనుతభుజంగ-రాయ కవిదేవ।
భూజమా ! నీకీర్తి-రాజిల్లునిఁకభూమి॥

---

17. హిందుస్థానీ భైరవిరాగము - అద్ధాతాళము

పల్లవి॥ సరసకురారా-సమయమిదేరా॥

1. పరిపరివిధములఁ-బ్రతిమాలుకొన్నను,।
చిర చిరలాడెదు-సరసుఁడవౌదురా॥

2. అరవిరిపానుపు-లమరించితి నిరా।
కుసువముదవనము-కుదురుపఱచితిరా॥

3. బిగువగుగుబ్బల-పొగురనరవికెలు।
పగులఁగసాగెను-సెగలను సైపరా॥

5. మనవిచేకొనవేమి-మదనగోపాల।
ఘనమా ! భుజంగరాయ-కవిరాజ పాలా॥

---

18. బేహాగ్ రాగము: ఏకతాళము.

పల్లవి॥ లీలమఱువలేనే-వాని-లీల, మఱువలేనే॥

1. ఏలాగు తాళుదు-బాలామణిరో ! నేఁడు।
చాలరతులచేత-సౌఖ్యముఁగూర్చిన॥

2. నిన్నటిరేయినా-కన్నులుమూసితాఁ।
దిన్నగానిలుమని-చన్నులఁజేఁబట్టు॥ లీల

3. దూరమునఁనిల్వ-మారుకేళికిటు।
చేరుమనుచునా-జారుపైటలాగు॥ లీల

4. తనయులవలెఁదన-దాసులఁజూచుచుఁ।
దనరభుజంగరావు-దాసునేలువాని॥ లీల

---

19. ముఖారిరాగము: ఆదితాళము.

పల్లవి॥ ఓవిరిబోఁడిరో-యోర్వఁగఁజాలనె।
కావవెనన్నుఁగూడి-ఘనరతులఁదేల్చి॥ ఓవి

1. చెమ్మగిల్లునీకు-చమ్ముల నారయెదఁ।
గ్రుమ్ముచుఁగౌఁగిలి-యిమ్మనివేఁడెద॥ ఓవి

2. కళలూరఁగనిఁకఁ-గాముకేళినినా।
కలవరముడుపవే-కాంతరో! మ్రొక్కెద॥ ఓవి

3. లలనామణిరో-వలసినరతులఁ।
గలలోనినుఁగూడి-సొలయుచుంటినే॥ ఓవి

4. రాజబహదరువి-రాజభుజంగ్రావు।
పూజలఁగైకొను-భూజనప్రియుఁడనే॥ ఓవి

---

20. బేహాగ్ రాగము - ఏకతాళము.

పల్లవి॥ పలుకఁడేమే చెలి-కలికిబోధనవిని॥ పలు

1. కలకాలమునీ-యలుకలెయాటను।
వలపులనువవి-తలఁపులాయెఁగదె॥ పలు

2. వెన్నెలనాబిగి-చన్నులమోపుచు।
నున్నను నామోము-కన్నులఁజూడఁడె॥

3. విరిబంతులుపై-విసరినఁగాంతుఁడు।
మరుని కేళిమాట-మనమునఁదల్పఁడె॥

4. రమణిరో! భుజంగ-రావునుతిపయి।
తమినుమఱయ్యను-దార్పఁగఁజూడఁడె॥

---

21. హిందుస్థాని కాఫీరాగము-అటతాళము.

పల్లవి॥ బలె! బలె! ననుఁజేరి-బాసలుచేసి।
కలికిరో! నామాట-తలఁపఁడేరాఁడే॥

1. అత్తరువేలనే-అలగంధమేలనే।
పొత్తుమఱచిపోయి-పురుషుఁడు రాఁడాయె।
చిత్తజుబారినేఁ-జేరితినేచెలి॥

2. సారెకుఁబయ్యెద-జాఱఁదీయుచువాఁడు।
కూరిమి కౌఁగిటఁ-గోరెడువాఁడేడే।
మాయ బారి నెటు-నోర్తునేచెలి॥

3. సన్మానముల నెంతో-సలుపుచున్ననాపై।
మన్మనోహరునకు-మననేమిరాకపోయె।
మన్మథుచేఁతలెటు-మాన్పుదునేచెలి॥

4. రంగనాథుఁడుకవి-రాజభుజంగరావు।
మంగళనుతులన-మ్మఁబచిరాకున్నాఁడే।
యంగజుఘాకకు-నాగుదునేచెలి॥

---

22. వసంత రాగము - రూపక తాళము.

పల్లవి॥ ఎంతకాంతమే-వ-సంతఋతు॥ వెంత॥
యింతిరో! యీకనులపండు-వెపుడుఁజూడమే॥ ఎంత॥

1. కలువలదొరచేయి-కాసెవెన్నెల।
చిలుకలుకోకిలలు-చేసెరొదల॥ ఎంత॥

2. మల్లెలుచేమంతులెల్ల-కొల్లలాయెనే।
చల్లనివాయువు వెద-చల్లసాగెనే॥ ఎంత॥

3. ఝుమ్మను మధుపము లెంతో-సొగియుఁలీలలేఁ।
దుమ్మెదలుపూవులెల్లఁ-గ్రమ్మెనాబలే! ఎంత॥

4. ఇంతవింతయౌటవా-సంతకాలము!
కాంతుఁడౌభుజంగరాయ-కవినుతింపఁడే॥ ఎంత॥

---

23. కమాసురాగము: ఆదితాళము.

పల్లవి॥ వగపేలనే? -వలదనవే॥ వగ॥

1. పగవాఁడనే-పతిమూరెడు।
వగలాఁడికి-మగఁడేలనే॥ వగ॥

2. తరుణినాతోఁ-పగవుచేసె।
చిరుపగవు-చెల్లదనవే॥ వగ॥

3. మానిసికొక-మాటనాడు।
మానినితో-మునకేలనే॥ వగ॥

4. రహిభుజంగ-రావు నేలిన।
మహిమవిని-మతిరమ్మనవే॥ వగ॥

24. బేహాగ్ రాగము: ఏకతాళము.

పల్లవి॥ విరిశరమెటులైతురా॥

1. మరుఁ-డురుషముచును శర-ములను బైగురిఁ-జొనిపికడు
నురమ్మునఁగొలిపెచురు-కుమన॥ విరి॥

2. తలఁ-పులఁదనుపఁగల-వనుచునినువల-చితినిమదిఁ
గలఁ-పకురకవుఁగిలి-యిడర॥ విరి॥

3. మొగ-తనమెనాబిగి-చనులకనపొగ-రడఁపకయు
సొగ-సులఁగులుకఁదగు-నటర॥ విరి॥

4. నతి-సలిపెదను బ్రతి-మాలెదను సతి-నేలినను
మతి-భుజంగరావునుతి-సలుపు॥ విరి

25. హిందుస్థానీ కాఫీరాగము. ఆదితాళము.

పల్లవి॥ రావటరా-రాతిరియింటికి॥ రావ॥

1. భూవలయమునను-బూఁబోఁడులు లేరా।
యేపనితక్కైన-నీవిద్దికలదా॥ రావ॥

2. అవసరపడినీవయి-నాసచేసితినని।
చవుకగాఁజూడఁగా-నవునటరాయేరా॥ రావ॥

3. చలువపన్నీటితో-జలకమాడింతున।
గ్గలసియీవేళనా-కలవరముడుపరా॥ రావ॥

4. ఘనత-భుజంగరాయ-కవిపోషకుఁడవని।
వినతులఁజేసెద-వేగరారాయిఁక॥ రావ॥

---

26. జేహాగ్ రాగము : ఏకతాళము.

పల్లవి॥ రేపనెదవేమిరా-సామినా-లోపమేమో-తెల్పరా॥

1. ఈపూటకైననే-నోపలేరా సామి!।
రేపుమాపటికె-పోపోదానిఁజేర॥ రేప॥

2. ఒక్కనాఁడుండిన-మొక్కమొలచెనో!।
యక్కడనీకున్న-మక్కువ తెలిసెలే॥ రేప॥

3. పొందుకోరెదనీవా-సుందరిఁగూడిన।
యందమంటునని-యాసఁజేసియిఁక॥ రేప॥

4. అందముకాదుగో-వింద! భుజంగరావు।
నందనంబుల-నందుకొనుమిఁక॥ రేప॥

---

27. జంఝూటి రాగము : చాపుతాళము.

పల్లవి॥ ఏమిసేతు-నెటులసైతు-నామనోహరా।
కాముడిరిశరమిటుననుఁ-గాసిచేసెరా॥ ఏమి॥

1. నీమనసునన్నుఁజూచి-నీటుకాదేరా।
కోమలులనేఁచనింత-కోరికేలరా॥ ఏమి॥

2 కరముయౌవనంబిదె నీకుఁ-గట్టమిచ్చెద।
విరివిగానధరామృతమున-విందుచేసెద॥

3. ఆరమణివలెనినునే-నాదరించెద।
కరుణఁజేసికఱవుతీరఁ-గౌఁగిలింపరా॥

4. సారెకుభుజంగరావు-సన్నుతించెరా।
మారజనకనామీఁద-మనసునిల్పరా॥

---

28. హిందుస్థాని కాఫీరాగము : ఆదితాళము

పల్లవి॥ మాయచేసినాఁడే-చెలి-మాయచేసినాఁడే॥

1. వేయుసాగెసుమ-సాయకుఁడస్త్రముల।
డాయవెతలుపిఁకఁ-దీయవె యనివాఁడు॥

2. మారునిపోర మై-జారినచెమటల।
నారుపవీవన-షేరబొమ్మనివాఁడు॥

3. చానరోనిముసము-జాముయిత్తోఁచెనే।
కానుకఁదేఁబోదుఁ-గాదనకనివాఁడు॥

4. ధరనుభుజంగరావు-దాసునిఁబ్రోచిన।
సరసునిమాటలు-వరములౌ! బలెవాఁడె॥

---

29. బేహాగ్ రాగము : ఆదితాళము.

పల్లవి॥ ఏరామోసపోయెద-నింతలోనే॥

1. దారిఁదప్పితివో-జానియిలుకాదురా।
యోరవాఁకిటినాకె-యుంచిపరుండురా॥

2. పరిజేరినా మేను-తడవి చూచెదవు।
మరియాదదక్కఁను-మతికోపవతియాపె॥ ఏరా॥
3. ప్రొద్దైనఁజూడవు-పోకళ్లుపోయెదు।
ముద్దులుకుడిచెదు-మోమాటముంచదు॥ ఏరా॥
4. ననుజేరరాకురా-ననునంటఁబోకురా।
ఘనతభుజంగరావు-కవినుతివినఁబోరా॥ ఏరా॥

---

30. హిందుస్థానీ తోడిరాగము: అద్దాతాళము.

పల్లవి॥ ఏమిరామనోహరా నా-కేమితోఁచదాయరా।
కాముబారిఁద్రోచినన్నే-భామఁగూడినావురా॥ ఏమి॥
1. పండువెన్నెలలు వేసఁగి-మెండలయిమండెరా।
బొండుమల్లెపాన్పునిప్పుల-గుండముగనుండెరా॥ ఏమి॥
2. నిన్నుఁగూడు వేడుకమును-నన్నెఱుఁగనైతిరా।
నిన్నుఁగానలేకపిదప-నన్నెఱుఁగనైతిరా॥ ఏమి॥
3. సుందరిఁబ్రతిమాలితినీదు-పొందునాకుఁగూర్పరా।
యుందమయినయిరవుమనకుఁ-బొందుపఱచినానురా॥ ఏమి॥
4. అల్లి వెన్నెలబందిటికి-మెల్లనన్నుఁజేర్పరా।
చల్లఁగా భుజంగరావు-సరసుఁబ్రోచువల్లభా! ఏమి॥

---

31. సుఖారిరాగము: అటతాళము.

పల్లవి॥ సరసకత్తైయని-సకియపలలోఁబడ-సామి-నేనేమందురా॥
1. విరిబంతులచేముంచిని-సిములోనముంచి
మురిపించితే నెతో-మోఁచేయునాకించు॥ సరస॥

2. మందులమారియా–మాయలాఁడిదాని–
 పొందుపాయవేమిరా
యందచెవినహరి–యల్లరివాఁడనె।
సుందరాంగివలపు–సూదిమొనకొలుపు॥

3. పాటలాంధరికి నే–పాటిప్రేమకలదో–
 మాటికిలంచమురా।
కూటమిఁకనీకుఁ–గూడదుమాడువా।
రాటఁబెట్టిబల్కొ–రాటమునొనరించు॥

4. మాటికిమాటికి నిన్ను–మమతఁజూపుమన్న–
 నేఁటికిదయరాదురా॥
మాటికిశ్రీవెలయు–మంత్రిప్రగడరాజ।
కోటిభుజంగరాయని–బోటిగుణముమఁగు॥

---

32. అమీరుకల్యాణిరాగము – అద్దాతాళము.

పల్లవి॥ ఏమిసేతురా–నామనోభవా॥

1. ఏమొకానినిన్ను–నేమఱుచునన్న।
నామనమునందు–నాటియుంటివిరా॥

2. మలయసమీరము–వడగాలిమైతోఁచె।
చలువలపన్నీరు–చిలువలవిసమయ్యె॥

3. మారునిశరముల–బారికిఁబాల్పడిఁ।
గూరిచినావిధి–క్రూరతనూపెరా॥

4. మహితభుజంగ–మాన్యకవిపాలా!।
మహిమతెలిసెరా–మాటలాడరారా॥
